



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 3 మే 2025 పేజీలు 10


## హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందేలా

# ప్రతి శాఖ అధికారులు కృషి చేయాలి

### కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లో మరింత వేగంగా వెళ్ళాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి. తుంగభద్ర బ్లాక్‌నందు శ్రవన్‌కుమార్ హాల్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ ,పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశానికి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితోకల్సి కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. దిశ కమిటీ చైర్‌పర్సన్ హోదాలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సమావేశంలో ఏం.పి. ఈటెల రాజేందర్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్,ఎల్.ఎం.డి. అన్ని బ్యాంకుల్లో ముద్ర లోన్స్,ఏడ్యుకేషన్ లోన్స్,ఎం.ఎస్.ఎం.ఈ.లపై సమీక్షించారు. హైదరాబాద్ నగరంలో రైల్వేస్,ఏలక్ట్రిసిటీ,నేషనల్ హైవేస్,బ్రిడ్జిల నిర్మాణంతోపాటు తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు,మహిళా సంఘాల ఉన్నతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలద్వారా ఆర్థిక బలోపేతానికి చేయూతను మిగతా 2లో

## జిహెచ్ఎంసికి ఎర్లీబర్డ్ ద్వారా రూ 900.93 కోట్ల ఆస్తి పన్ను వసూలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఎర్లీబర్డ్ పథకంలో భాగంగా జీహెచ్ఎంసికి రికార్డు స్థాయిలో రూ. 900.93 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు అయ్యింది. గత సంవత్సరం రూ. 831.23 కోట్లు వసూలు కాగా, గత సంవత్సరానికి మించి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 900.93కోట్ల రూపాయలను జీహెచ్ఎంసీ సేకరించింది.2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తిపన్నును ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లిస్తే పన్ను మొత్తంపై 5శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో ఆస్తిపన్ను చెల్లించే సంస్థలు, కార్యాలయాలు, వ్యక్తులు ఎర్లీబర్డ్ పథకాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎర్లీబర్డ్ పథకాన్ని 7,93,552 మంది వినియోగించుకున్నారు. ఎర్లీబర్డ్ పథకంపై డిప్యూటి కమిషనర్లపై నిరంతర సమీక్ష,టెలీకాన్ఫ్రెన్సులు, వివిధ ప్రచార సాధనాల్లో విస్తృత ప్రచారం నిర్వహించడం వల్లే గత సంవత్సరం కన్నా అధికమొత్తంలో పన్నులు వసూలయ్యాయి. జీహెచ్ఎంసి ఉన్నతాధికారులు, జోనల్, డిప్యూటి కమిషనర్లు అన్ని విభాగాల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే గత సంవత్సరాన్ని మించి ఆస్తిపన్ను వసూలయ్యింది. పెరుగుతున్న ఎర్లీబర్డ్ వసూళ్లు 2023-24 : రూ. 785.94 కోట్లు, 2024-25 : రూ. 831.23 కోట్లు 2025-26 : రూ. 900.93 కోట్లు

## "చంద్రభాగ" పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: రవీంద్రభారతిలోని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాంగణంలోని చాంబర్‌లో శుక్రవారం జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల కథల అనువాద సంకలనం "చంద్రభాగ" కథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కవి, అనువాద రచయిత, డాక్టర్ రూప్ కుమార్ డబ్బికార్ అనువదించిన ఈ కథలు భారతీయ కథా సాహిత్యానికి దర్పణం పడుతుందని, ఇలాంటి గ్రంథాలను ముద్రించి వెలుగులోకి తెస్తూ విశేషమైన సాహిత్య కృషి చేస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారిని, అలాగే గ్రంథ రచయిత డాక్టర్ రూప్ కుమార్ డబ్బికార్‌ను మంత్రి అభినందించారు. అలాగే తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన తెలంగాణ సాహిత్య గ్రంథ సూచి పుస్తకాన్ని మంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు సోమశిల తిరుపాల్, తంగిరాల చక్రవర్తి, అనంతరాజు మోహన్ కృష్ణ, తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో

# బేషరతుగా చర్చలు జరపాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపి, ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి అని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ బషీర్ దేశోద్ధారక భవన్లో వామపక్షాల సదస్సు జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర సదస్సులో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జస్టిస్ బి.చంద్ర కుమార్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.జి.రాంచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఆర్. ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకిరాములు, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజా రమేష్ , ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శి సి సిహెచ్.మురహరి, మిగతా 2లో

# హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందేలా ప్రతి శాఖ అధికారులు కృషి చేయాలి



**మొదటి పేజీ తరువాయి :**అందించాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఏత్తున నిధులను, పథకాలను అమలు చేస్తున్నదని లక్ష్యం మేరకు పథకాలు అమలు అయ్యేలా చూడాలన్నారు. విశ్వకర్మ పథకంద్వారా అన్ని కుల వృత్తుల వారు చేసుకున్న దరఖాస్తులను అర్హత మేరకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. బల్దియా పరిధిలో డబుల్ బెడ్ రూమ్‌లను నిరుపేదలకు అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా,పెండింగ్‌లోనున్న 1477 డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్ళ పట్టాలను 15 రోజుల్లోగా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సి.ఎస్.ఎస్. పథకంకింద గిరిజన సంక్షేమానికి 50,930 మంది విద్యార్థులకు మాట్రిక్ స్కాలర్‌షిప్ రూ.11కోట్ల 59లక్షలకుపైగా నిధులు అందించామని,బి.సి.ఆర్.టి.ఎఫ్.ద్వారా 2818మంది విద్యార్థులకు ఉపకార వేతనాల కంద రూ.6కోట్ల9లక్షలపైగా నిధులు ఇవ్వడ ం జరిగిందన్నారు. అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీకాదని, ఓల్డ్ సిటీ,గౌలిగూడ,అంబర్‌పేట్, సనత్‌నగర్,ఖైరతాబాద్, సికింద్రాబాద్‌వంటి ప్రాంతాలు కీలకమని,బల్దియా, జలమండలి సంస్థలు నగర మౌళిక వసతుల కల్పనలో కీలకపాత్రను పోషిస్తున్నాయని,నిధులు కొరత లేకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులకోసం పూర్తిస్థాయిలో సమాచారాన్ని సమర్పించాలని, హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి,పాతబస్తీ ప్రాంతాల్లో మౌళిక వసతులకొరత,ప్రాథమిక సౌకర్యాల సమస్యలు మరింతగా తలెత్తుతున్నాయన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధులు ఆదారంగా పథకాన్ని ఉపయోగించి,కార్డును నమోదు చేసుకోవాలని,మత్స్య శాఖద్వారా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంకింద 2021-2025వరకు 29 యూనిట్లను అందించడం జరిగిందన్నారు. ప్రతి డివిజన్‌కు సంబంధించిన అవసరాలను గుర్తించి, కేంద్రానికి వివరాలు అందించాలని, డంప్ యార్డులు పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రపరచడానికి అవసరమైన నిధులను తీసుకురావడానికి స్థానిక అధికార యంత్రాంగం సమగ్ర సమాచారం ఇవ్వాలన్నారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్‌వరకే పరిమితమైన మొదటి విడతను విస్తరించి, రెండవ,మూడవ,నాలుగవ విడతలకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఎం.పి. ఈటెల రాజేందర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి,అదనపు జిలా కలెక్టర్ ముకుందరెడ్డి,జాయింట్ సి.ఈ.వో.పల్లవి,,సి.పి.ఓ. డా. సురేందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా చర్చలు జరపాలి

**మొదటి పేజీ తరువాయి :**ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు ప్రసాద్, సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు విశ్వనాథ్, అరుణోదయ నాయకురాలు విమలక్క ప్రసంగించారు. కగార్ ఆపరేషన్ పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మానవ సంహారాన్ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో బేషరత్ చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వారిని శాంతి చర్చలకు పిలవాల్సిందిపోయి అందుకు పూర్తి విరుద్ధంగా 25 వేల మంది కేంద్ర సాయుధ బలగాలతో కర్రెగుట్టలను అష్ట దిగ్బంధనం చేసి ఆదివాసీల హననానికి వ్యూహా రచనలు చేయడం దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మనుషులను చంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు : కూనంనేని సాంబశివరావు...** ఈ దేశ పౌరులైన మావో యిస్టులను తేదీ, సమయం నిర్దేశించి మరీ సంహరి స్తామని ప్రకటించే హక్కు కేంద్ర హోంమంత్రి అమిత్ కు ఎవరిచ్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రజలు ఎవరైనా తప్పు చేస్తే వారిని రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన చట్టాల ప్రకారం శిక్షించాలే తప్ప కాల్చి చంపే అధికారం ఏ ఒక్కరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో రాజీవ్ అత్యంత దారుణంగా చంపిన వారికే క్షేమాభిక్ష పెట్టాలని ఆయన కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ మానత్వంతో కోరారని సాంబశివరావు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం అత్యంత దుర్మార్గంగా మావోయిస్టు లను చంపుతోందని, అసలు వారి ఎజెండా ప్రశ్నించే వారిని చంపడ మేనా సమాధానం చెప్పాలన్నారు. ఈ ఘటనలను న్యాయస్థానాలు సుమో టాగా స్వీకరించి న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. ఇప్పుడు బిజెపి పాలకులు తామే శాశ్వతమని అనుకుంటున్నారని, ఆయితే ప్రజాస్వా మ్యంలో ప్రజలు, చట్టాలు మాత్రమే శాశ్వతమని, అవే శక్తివంతమని ఈ ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు. మావోయిస్టులు అనుసరిస్తున్న రాజకీయ పంథాకు ఇది సరైన సమయం గాని, ప్రస్తుతం దేశంలో అలాంటి పరిస్థితులు లేవని, దీనిని వారు కూడా ఆలోచించాలని కోరారు.

**ఇది రాక్షస మనస్తత్వం కలిగిన ప్రభుత్వం : జస్టిస్ చంద్రకుమార్**

కాల్పులలో పోలీసులు, ఆదివాసీలు, మావో యిస్టులు, ఎవరు చనిపోయిన అందరికీ బాధాకర మే అన్నారు మేధావులు అందరం కలిసి ఓ శాంతి కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు దీనికి మావోయిస్టులు సిద్ధమన్నారు, ఆయుధాలు ఉపయోగించమని ప్రకటించారు ఈ లోపు కేంద్ర ప్రభుత్వం కర్రే గుట్టలను ముట్టడిం చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. మావోయిస్టులను అంతం అందించడమే లక్ష్యంగా కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడు తుందని చెప్పారు. గళం వినిపిం చాలని కోరుతూ సదస్సులో పలు తీర్మానాలు ఆమోదిం చారు. సదస్సు అధ్యక్షుడు కూనం నేని సాంబశి వరావు పలు తీర్మానాలు ప్రతిపాదించగా, రాష్ట్ర సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆపరేషన్ వ్యతిరేకంగా అన్ని జిల్లాల్లో ఈనెల ఐదు నుంచి పది వరకు సదస్సులు, సమావేశాలు, నిరసనలు, మానవహారాలు, జరపాలని నిర్ణయించారు. ఆపరేషన్ నిలిపివేతను కోరుతూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల ద్వారా కేంద్రానికి వినతి పత్రాలను అందజేస్తామని సదస్సులో నిర్ణయించారు

## కుల గణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : కుల గణన పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు బలహీన వర్గాలకు మేమెంతో మాకంతా అన్న విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. కులగణన ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులతో కలిసి రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఆనాడు చేపట్టిన కులగణన వల్లే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలిచినందుకు మంత్రుల చిత్రపటాలకి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కులగణన కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పోరాటం అని, ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అని అన్నారు. ఇప్పటికే కుల గణన నిర్వహించిన తెలంగాణ రాష్ట్రం నుంచి సమాచారాన్ని సేకరించి, ఆ డేటాను ఉపయోగించి సమగ్ర చట్టాన్ని రూపొందించాలని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను గుర్తు చేస్తూ కేంద్రాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్, నాయకులు రెహమాన్, హనీఫ్, ఇస్మాయిల్, ముక్తార్, ప్రేమ్, సాజిద్, లతీఫ్, ఖాజా, వెంకట్ రెడ్డి, చాంద్, రాంబాబు, ఆనంద్ సింగ్, శశిరేఖ, శ్రీజ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉమాదేవి, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి

## కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని, పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని సుఖమయంగా జీవించాలని కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ చిత్తరమ్మ ఫంక్షన్ హాల్ లో డా.పెరియా గజేందర్ బాబు పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డా.పెరియా గజేందర్ బాబు దంపతులను పుదీనామాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 1985 లో గజేందర్ బాబు గాజులరామారం ట్విట్టర్ గా ఉద్యోగం పొంది.. దాదాపు 30 సంవత్సరాలు తన సేవలను నియోజకవర్గ ప్రజలకు అందించారాని గుర్తు చేశారు. నాలుగు సంవత్సరాలు ఇంటలిజెన్స్ లో పనిచేసారని, ఆయా వ్యాఎత్తుల్లో తను ఎంతో నిజాయితీగా పని చేసారన్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ గా పదవి విరమణ స్వీకరిస్తూ కూడ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు కృషిషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి సహా ఉద్యోగులు, బంధు మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సహేదియోకు శుభాకాంక్షలు తెలిపిన ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా హేమంత్ సహేదియో రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చందానగర్ సర్కిల్ ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలా ఏసీపి నాగి రెడ్డి, ఏఎంసి ఎం. విజయ్ కుమార్, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత, నాటక ప్రయోక్త, భూమిక నట శిక్షణ సంస్థ వ్యవస్థాపకుడు ఉదయభాను గరికిపాటి కన్నుమూత



హైదరాబాద్, మేజర్‌న్యూస్: 72 ఏళ్ల ఉదయభాను నాటికి రంగంలో విశేష కృషి చిక్కడపల్లిలో తన స్వగృహ ంలో 'భూమిక'అనే నట శిక్షణాలయాన్ని స్థాపించి ఎన్నో ప్రయోగాలు చేసి పలువురి ప్రశంసలు పొందారు. రైల్వేలో పని చేస్తున్న రోజుల్లో, రిటైరైన తర్వాత వారి దృష్టి అంతా రంగస్థలంపైననే.

# భారతదేశపు మొట్టమొదటి స్పోర్ట్స్ బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్ ప్రారంభం

## వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ, సిక్స్ ఎస్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ల్యాబ్

## కార్యక్రమంలో పాల్గొన్న పుల్లెల్ల గోపీచంద్, ఎమ్మెస్కే ప్రసాద్, అంజు బాబీ జార్జ్



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రపంచ స్థాయి విద్యతో పాటు అత్యుత్తమ క్రీడా శిక్షణ అందించే దిశగా మరో ముందడుగు పడింది. ఇందుకు దోహదపడే వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ, సిక్స్ ఎస్ స్పోర్ట్స్ అధికారికంగా ప్రారంభమైంది. ట్రిషే ప్రైవేట్ లిమిటెడ్ కు అనుబంధంగా సిక్స్ ఎస్ స్పోర్ట్స్ కొనసాగుతోంది. ఇప్పుడీ సంస్థ వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ, సిక్స్ ఎస్ స్పోర్ట్స్ ప్రత్యేకతలు, అందులోని సదుపాయాల ను ఆయా సంస్థల ప్రతినిధులు మీడియాకు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని హోటల్ తాజ్ డెక్కన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పుల్లెల్ల గోపీచంద్ (ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్, గోపీచంద్ అకాడమీ వ్యవస్థాపకులు), ఎమ్మెస్కే ప్రసాద్ (భారత మాజీ క్రికెటర్, మాజీ చీఫ్ సెలెక్టర్), అంజు బాబీ జార్జ్ (వరల్డ్ అథ్లెటిక్స్ పతక విజేత) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు డాక్టర్ రౌల్ రోడ్రిగ్జ్ (వైస్ ప్రెసిడెంట్,వోక్సెన్ యూనివర్సిటీ ), ఆంటోనీ చాకో (డైరెక్టర్, సిక్స్ఎ స్ స్పోర్ట్స్, బిజినెస్ సొల్యూషన్స్),అనిల్ నాయర్ (స్పోర్ట్స్ మీడియా, ఇన్వెస్ట్మెంట్ గ్లోబల్ సీఈవో) తదితరులు హాజరయ్యారు. వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ – సిక్స్ ఎస్ స్పోర్ట్స్ ప్రత్యేకతలు: ఆధునిక స్పోర్ట్స్ సైన్స్ సెంటర్ అథ్లెట్ల కోసం మనదేశంలోనే తొలి బ్రెయిన్ ట్రైనింగ్ ల్యాబ్,ఏఐ ఆధారిత స్పోర్ట్స్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ స్పోర్ట్స్ సైన్స్,టెక్నాలజీలో రీసెర్చ్, విద్య, క్రీడల్లో డ్యుయల్ కెరీర్ మార్గాలకు అవసరమైన నిర్మాణాత్మక ప్రణాళిక , డ్యుయల్ కెరీర్ ,అథ్లెట్ ఎగ్జిట్ సపోర్ట్ ప్రోగ్రాం, ఎలైట్ అకాడమీ భాగస్వామ్యాలు: పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఎమ్మెస్కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ, అంజు బాబీ జార్జ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ హై పర్ఫామెన్స్ సెంటర్,కేరళ బ్లాస్టర్స్ ఫుట్బాల్ అకాడమీ (స్పోర్ట్ హుడ్ తో భాగస్వామ్యంగా) కాగా, అథ్లెట్ ట్రాన్స్ ఫర్మేషన్ కోసం విద్యాసంస్థలు, క్రీడలను అనుసంధానించాల్సిన అవసరం ఉందని రౌల్ రోడ్రిగ్జ్ అభిప్రాయపడ్డారు. క్రీడలకు అతీతంగా కెరీర్ మార్గాలను నిర్మించడానికి వోక్సెన్ యూనివర్సిటీ కృాఎషి చేస్తోందని చెప్పారు. మనదేశంలోని అథ్లెట్ల నిర్మాణాత్మక పరివర్తనకు ఉన్న ప్రాముఖ్యతను ఆంటోనీ చాకో తెలిపారు. అథ్లెట్లకు స్టోరీ టెల్లింగ్, మీడియా లిటరసీ, వ్యవస్థాపక ఆలోచనలను బోధించడం అవసరమని అనిల్ నాయర్ తెలిపారు. క్రీడా జీవితంలో తనకు ఎదురైన అనుభవాలను అంజు బాబీ జార్జ్ పంచుకున్నారు.క్రమశిక్షణ, లైఫ్ ప్లానింగ్ వంటి అంశాలపై ఎర్లీ స్కూలింగ్ లో తప్పకుండా నేర్పించాలని సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ రితేష్ గౌడ్ సూచించారు. మెంటర్ షిప్, మెంటల్ స్ట్రెంత్, నైపుణ్య వైవిధ్యంపై ఎమ్మెస్కే ప్రసాద్ కీలక సూచనలు చేశారు. ఎడ్యుకేషన్, గైడెన్స్ తో పాటు ప్రపంస స్థాయి అవకాశాలను వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ సిక్స్ ఎస్ స్పోర్ట్స్ అందిస్తుందని పుల్లెల్ల గోపీచంద్ తెలిపారు. డిజిటల్ రీచ్, అథ్లెట్ అసెస్ మెంట్స్, స్కేలబుల్ మెంటర్ షిప్ కు సంబంధించి వోక్సెన్ విజన్ కు మద్దతివ్వడమే తమ లక్ష్యమని స్పోర్ట్ హుడ్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రాహుల్ ఆంటోనీ థామస్ వెల్లడించారు.

## ఉన్నత విద్యలో 2035 నాటికి 50 శాతం స్థూల నమోదు నిష్పత్తిని సాధించడంలో.. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం

### - ఏఐసీటీఈ ఛైర్మన్ ప్రొఫెసర్ టిజీ సీతారాం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉన్నత విద్యలో 2035 నాటికి 50 శాతం స్థూల నమోదు నిష్పత్తిని సాధించడంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకమని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ టిజీ సీతారాం తెలిపారు. భారత్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమిట్ (బీహెచ్ఈఎస్) 2025ను మహీంద్రా యూనివర్శిటీ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఇండియన్ ప్రైవేట్ యూనివర్శిటీల సమాఖ్య (సీఐపీయూ) నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిణామాలు వేగంగా మారుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా సంస్థలు దూరదృాఎష్టి గల నాయకులను తీర్చిదిద్దే బాధ్యతను భుజాలపై వేసుకోవాల్నారు. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020 ఒక మార్గదర్శక, విప్లవాత్మక విధానాన్ని అందిస్తుందని చెప్పారు. ఇది విమర్శాత్మక ఆలోచన వైపు మళ్లిస్తుందన్నారు. వేరు వేరు శాఖలుగా ఉన్న విద్యా విధానాల నుంచి ఒకే వైపు మారేలా ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా ప్రసంగాన్ని డాక్టర్ మెదూరి చదివి వినిపించారు... ప్రపంచ స్థాయిలో ఆలోచించే, మార్గదర్శకులైన, నిర్భయమైన నాయకులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత విద్యను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. దేశీయ జ్ఞాన సంపద, డిజిటల్ ఆవిష్కరణలు, అనుభవాత్మక విద్యా పద్ధతులను స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, సీఐపీయూ దక్షిణ భారత మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ యాజులు మెదూరి మాట్లాడుతూ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సమాజ పట్ల చైతన్యం కలిగిన భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే అంశంపై ఈ సమావేశం నిర్వహించడం మహీంద్రా యూనివర్శిటీకి ఎంతో గౌరవంగా ఉందన్నారు. ఈ సమావేశం సీఐపీయూ ప్రధాన కార్యదర్శి, ఎంఐటీ–వరల్డ్ పీస్ యూనివర్సిటీ (పూణే)ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాహుల్ కరాడ్ మాట్లాడుతూ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు నిరంతరంగా ఎదుగుతూ భారత విద్యా రంగానికి తమవంతు పాత్ర నిర్వహిస్తుందన్నారు. అయితే, సమస్యలు పరిష్కరించేందుకు, ప్రయోజనాలు పరిరక్షించేందుకు, పరిశోధన, నాణ్యత, ఆవిష్కరణ తదితర విలువలను కేంద్రంగా ఉంచేందుకు ఇలాంటి ఐక్య వేదిక అవసరం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వర్జీనియా టెక్, ఐఐఎం తిరుచిరాపల్లి, టీఐఎఫ్ఆర్, ఇస్రో–యూనివర్సిటీ ఆఫ్ పూణె, బిట్స్ పిలానీ, నిక్మార్ విశ్వవిద్యాలయం, సింబయాసిస్ ఐబీఎం హైదరాబాదు, శ్రీశ్రీ యూనివర్సిటీ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు తమ అంతర్జాతీయ దృాఎక్పథాలతో సమిట్ను మరింత స్ఫూర్తిదాయకంగా మార్చారు. ఈ కార్యక్రమంలో నాక్ కార్యనిర్వాహక కమిటీ, ఎన్బీఏ ఛైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే,సీఐపీయూ గౌరవ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జీకే షిరుడే తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 4వ తేదిన జరిగే రాష్ట్ర టి.జె.ఎ.సి. రాష్ట్ర స్థాయి ఉద్యోగ సదస్సుకి భారీగా తరలిరండి– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర టి.జె.ఏ.సి. ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదిన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన్ భవన్లో నిర్వహించే ఉద్యోగ సదస్సుకు పెద్ద సంఖ్యలో నాల్గవ తరగతి ఉద్యోగులు తరలివచ్చి, ఉద్యోగ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఓ ప్రకటనలో కోరారు. ఈ ఉద్యోగ సదస్సు కార్యక్రమం టిజెఏసి ఛైర్మన్ మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాస్ల సారథ్యంలో ఈ సదస్సు జరుగుతుందని,ఈ



సదస్సులో ప్రధానంగా ఉద్యోగులకు రావల్సిన హక్కుల గురించి ప్రధానంగా ముఖ్య అతిథులు చర్చించి, ఉద్యోగుల్లో మరింత ధైర్యాన్ని నింపుతారని,కేంద్ర సంఘంనుంచి నతవంతు బాధ్యతగా తాను నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం తరపున అన్ని జిల్లాల అధ్యక్ష,కార్య దర్శులకు, హైదరాబాద్ నగర శాఖ అధ్యక్ష,కార్య దర్శులకు, ప్రాజెక్టు సంఘాల అధ్యక్ష,కార్య దర్శులకు,కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులందరు తప్పని సరిగ్గా ఉద్యోగ సదస్సులో హాజరుఅయి, సదస్సును విజయవంతం చేయాలని కొండూరు గంగాధర్ కోరారు.

## సుల్తాన్బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతా–ఇన్స్పెక్టర్ కె. నర్సింహ




అబిడ్స్జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః సుల్తాన్బజార్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా కె. నర్సింహ్మా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె. నర్సింహ మాట్లాడుతూ సుల్తాన్బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని,స్థానిక ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడేందుకు పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తానని ఆయన తెలిపారు. విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు స్థానిక ప్రజలు పూర్తి సహకారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఏంతటివారైనా సహించేదిలేదని,వారిపట్ల కఠినంగా వ్యవహారిస్తానని ఆయన హెచ్చరించారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపును పరిశీలించిన జోన్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జి.హెచ్.ఎం.సి. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,విజయనగర్కాలనీ స్విమ్మింగ్ ఫూల్లో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం సందర్శించి, ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ శిక్షణ శిబిరాల్లో జరుగుతున్న శిక్షణ కార్యకలాపాలు,మౌలిక సదుపాయాల స్థితిగతులు,పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై సమగ్రంగా ఆమె సమీక్షించి, కోచ్లు, సిబ్బంది,పిల్లలకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రహీనా బేగం మాట్లాడుతూ యువతలో క్రీడాపై ఆసక్తి పెంపొందించేందుకు తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించినట్లు, విజయనగర్కాలనీలోని స్విమ్మింగ్ ఫూల్లో వాటర్ను క్లోరినేషన్ చేయడం జరుగుతుందని, ప్రాంగణంలో శుభ్రతపట్ల అప్రమత్తంగా ఉండడం, పిల్లలకు సురక్షితమైన,ఉత్తేజక వాతావరణం కల్పించేందుకు తమవంతు పూర్తి కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. అవసరమైన క్రీడా పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. నగర యువతలో క్రీడలపై మరింత ఆసక్తి పెంచేందుకు సమ్మర్ క్యాంపుద్వారా తగిన అవగాహన కలిస్తున్నట్లు, ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి ఆదేశాలమేరకు,బల్దియా స్పోర్ట్స్ అదనపు కమీషనర్ యాదగిరావుల పర్యవేక్షణలో జోన్ పరిధిలో ఈసారి మరింత విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వసతి సౌకర్యాలను కల్పించేదిశగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు జోన్ అదనపు స్పోర్ట్స్ డైరెక్టర్ రహీనా బేగం తెలిపారు. ఈ సందర్భంగా రహీనా బేగం ప్రత్యేకంగా హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో షటిల్ ఆటను ఆడి అందరిని ఎంతో ఆశ్చర్యంలో ముంచేత్తారు.

# జీహెచ్ఎంసి అవినీతి చైన్ మెన్‌లపై చర్యలు తీసుకోండి

## మేయర్‌కు ఫిర్యాదు చేసిన దళిత చైతన్య సంఘం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పదుల సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ అక్రమంగా కోట్లు గడిస్తున్నా జీహెచ్ఎంసి చైన్‌మెన్ (మున్షి)లపై వెంటనే చర్యలు చేపట్టాలని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిను కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మేయర్‌ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలోని బేగంపేట్, సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్‌లో గత 15, 20 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. సికింద్రాబాద్‌లో అక్కడక్కడ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు బేగంపేట సర్కిల్లో మాత్రం ఫిర్యాదు చేసిన భవనాలపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని, బేగంపేట సర్కిల్‌కు ఏసిపిగా ఉన్న సుష్మిత అక్రమ భవనాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మేయర్ గద్వాల విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఈ అవినీతికి కారణం గత 15, 20 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహించడమేనని.. ఎట్టి పరిస్థితిలో చైన్ మెన్‌లను ఉపేక్షించకుండా వెంటనే స్థాన చలనం చేయాలని మేయర్ ను ముప్పిడి నవీన్ కుమార కోరారు. వెంటనే స్పందించిన మేయర్ జీహెచ్ఎంసి పరిధిలో అందరు చైన్‌మెన్ (మున్షి)లను అతి త్వరలో బదిలీ చేయబోతున్నామని చెప్పినట్లు ముప్పిడి ఈ సదర్భంగా వెల్లడించారు. చైన్‌మెన్ ల అవినీతి, అక్రమ ఆస్తులపై అతి త్వరలో అవినీతి నిరోధక శాఖకు కూడా ఆధారాలతో సహా ఫిర్యాదు చేయనున్నట్లు ముప్పడి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఉగ్ర దాడికి నిరసనగా ఆల్విన్ కాలనీ ముస్లింల ర్యాలీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్, జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్ ( ప్రార్థన) అనంతరం ఎల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని పాకిస్తాన్ మర్దబాద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు. పాకిస్తాన్ చేయించినట్టి ఉగ్ర దాడి చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భవిష్యత్లో ఇలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం లో ముస్లిం యువకులు, మత పెద్దలు భారీ గా పాల్గొన్నారు.




# బిజెపి నాయకులది పేర్ల కోసం ఆరాటం - అభివృద్ధికి ఆటంకం

## చిల్లర రాజకీయాలకు తెరలేపిన బిజెపి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

## ఎన్జీఓస్‌కాలనీలో శిలాఫలకం ధ్వంసం విషయంపై స్పందించిన బిఆర్ఎస్ నాయకులు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషి వల్ల 1.95 కోట్ల రూపాయల నిధులతో ఎన్జీవోస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్‌లో గ్రంథాలయం నిర్మాణం కోసం గురువారం ఉదయం 10 గంటలకు శంఖుస్థాపన కార్యక్రమం చేసి ప్రారంభిస్తే అక్కడ ఏ మాత్రం కూడా ప్రతిఘటించకుండా టెంకాయ కొట్టి ఆ తరువాత ఫోటోలకు ఫోజులిచ్చి ఆ తరువాత సాయంత్రం శిలాఫలకంలో వారి యొక్క నాయకులు యంపి ఈటెల రాజేందర్ పేరు చిన్న అక్షరాలతో పెట్టారనే నెపంతో పథకం ప్రకారం వాళ్ల అనుచర వర్గాన్ని తీసుకెళ్లి సదరు శంఖుస్థాపన శిలాఫలకాన్ని కూలగొట్టడం డివిజన్ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసిందని బిఆర్ఎస్ నాయకులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చింతల రవికుమార్, నిర్మలాదేవి, అనిల్‌చౌదరిలు పేర్కొన్నారు. ఎన్నో రోజులుగా ఈ పనులకు ఆటంకాలు కలిగిస్తు వస్తున్నరని, ఎట్టకేలకు పనులు ప్రారంభం అయితే ఓర్వలేక మరోసారి పనులకు ఆటంకం కలిగించేటట్లు చేస్తున్నటువంటి హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, అసలు వీళ్లకు కావాల్సింది ఏమిటి, పేర్లపెత్తనమా, లేక అభివృద్ధా చేసిన పని అభివృద్ధి కోసమైతే కాదు, మరి ఈపేర్ల కోసం వీధి రౌడీల్లా ఇలాంటి చిల్లర పనులు ఏంటి ? అసలు ఆ చదువుకున్న మూర్ఖులు ఎవరైనా ఇలా చేస్తారా అందులో పేర్లతో వచ్చేదేముంటుంది. మంచి మనస్సు ఉండాలి కానీ, గత నెల మంత్రివర్యులు శ్రీధర్‌బాబు కొన్ని పనులను ప్రారంభించడానికి ఎల్బీనగర్‌కు వచ్చి ఆ శిలాఫలకంలో స్థానిక ఎమ్మెల్యే పేరు కూడా కింది వరుసలో చిన్న అక్షరాలతో ఎక్కడో ఉంది. అయినా కానీ మంచి మనస్సుతో కలిసిపోయి మంచి వాతారణంలో ప్రారంభోత్సవాలు చేశారా లేదా ఆ తరువాత అవి కూలగొట్టారా పేర్ల కన్నా అభివృద్ధి ముఖ్యం, మరి మీకేందుకు ఈ చిల్లర రాజకీయాలు చదువు సంస్కారం ఉన్న వాడు ఎవరూ ఇలాంటి పని చేయరు హుందాగా వ్యవహరిస్తారు. ఇలాంటి పనికి మాలిన చర్యలు, వీధిరౌడీల వ్యవహారం వలన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారు. డివిజన్ పరువు బజారు పాలు చేసే విధంగా చేసిన కార్పోరేటర్ పదవికి అనర్హుడు అన్నారు. ఇలాంటి పనికి మాలిన చర్యలు వీధి రౌడీల వ్యవహారం వలన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ప్రజలు సిగ్గుతో తలదించుంటున్నారని, డివిజన్ పరువు బజారుపాలు చేసిన కార్పోరేటర్ పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు డిమాండ్‌చేశారు. ప్రజాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పగల గొట్టడం హేయమైన చర్య అని, శిలాఫలకం పగుల గొట్టడం ద్వారా 6 లక్షల ఓటర్ల ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్ల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు పేర్కొన్నారు. ఈ విషయం పై మధు యాష్కి గౌడ్ స్పందించి శిలాఫలకం ధ్వంసం చేసిన వారి విషయంలో తగినచర్యలు తీసుకునే విధంగా స్పందించాలని ఈ సందర్భంగా కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు.

## జిహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌ను కలిసిన కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో నెలకొన్నపలు సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ శుక్రవారం కార్పొరే టర్ శ్రవణ్ కుమార్ జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ కర్ణన్ ని కలిసి వినతిపత్రం సమ ర్పించారు. నగరంలో నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో నీటిని సద్విని యోగం చేసుకోవాలంటే ఇప్పుడే ప్రణాళిక రచించుకోవాలని, దోమల నియంత్ర ణకు కోల్డ్ ఫోగ్గింగ్ పరిశీలించాలని, బాలసర స్వతి నగర్ తదితర ప్రాంతాల్లో నాలా పరి వాహక ప్రాంతంలో భూమి కోల్పోయిన వారి కి నష్ట పరి హారం చెల్లించాలని, ఓల్డ్ మల్కా జిగిరిలో ఆగిపోయిన బస్తీ దావాఖానా మళ్ళీ పునరుద్ధరించాలన్నారు. సడన్ గా ట్రాన్స్ ఫర్ కావడం వల్ల గత కమిషనర్ ఇలాంబర్తి వద్ద కొన్ని కీలక మైన నిర్ణయాలు ఆగిపోయా యని, వాటిని వెంటనే అమలు చేయాలనికార్పొరేటర్ శ్రవణ్ కోరారు

## పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజి గూడ డివిజన్ పరిధిలోనీ సాయి నగర్ కాలనీకి చెందిన బిక్యా నాయక్ థైరాయిడ్ క్యాన్సర్ సమస్యతో కొంతకాలంగా బాధపడుతూ ఇటీవల చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం వారు కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ని సంప్రదించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి బాధితునికి 42,500 రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కు ను శుక్రవారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి దోహదపడుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న బాధితునికి వెంటనే సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు అందుతున్నాయని, ప్రజా పాలనలో ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు.

## ఆరు దశాబ్దాల నిరీక్షణకు మోడీ సర్కార్ ఫుల్ స్టాప్

### కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక విప్లవం

### కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం సరికొత్త రాజకీయ విప్లవానికి దారితీస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్ చంపాపేట్ చౌరస్తా లో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్ట లేదనీ, దేశ ప్రజల ఆరు దశాబ్దాల నిరీక్షణకు మోడీ సర్కార్ లో నేడు ఫుల్ స్టాప్ పెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల హక్కులను దారుణంగా విస్మరించడం, వారి రిజర్వేషన్లను నొక్కి వేయడం వారి పాలనా ధోరణికి నిదర్శనం. కానీ ప్రధాని నరేంద్ర మోదీ జనగణనలో కుల గణనను చేర్చుతూ, అన్ని కులాల గణనను శాస్త్రీయంగా సేకరించి వారికి సమగ్ర అభివృాఎద్ధి పథకాలు రూపొందించాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నార నీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, రామావురం శ్రీనివాస్, యోగిరాజ్, వీర రెడ్డి, రాజేష్, రమేష్, అనిల్, సుశీల్, శ్రవణ్ కుమార్, వేణు గోపాల్, మహిళ నాయకురాలు శైలజ, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్‌ను కలిసిన మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు






హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్సు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిశారు. మేయర్ ఎం.సి.సి.బి.ఏ ప్రతినిధులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగర అభివృాఎద్ధి, పారిశుద్ధ్యం, చట్ట సేవల వంటి కీలక అంశాలపై చర్చ జరిపారు. నగర అభివృాఎద్ధికి, పారిశుద్ధ్య నిర్వహణకు, నగర ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, తదితరాలను మేయర్ వారికి వివరించారు. నగర శుభ్రత, పారిశుద్ధ్యంపై జిహెచ్ఎంసి తీసుకుంటున్న చర్యల పట్ల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య నిర్వహణలో చూపుతున్న కృాఎషిని వారు అభినందించారు. ఇప్పటి వరకు శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచడంలో జీహెచ్ఎంసీ చేపట్టిన చర్యలపై ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో స్టాండింగ్ కౌన్సిల్స్ పాత్రపై చర్చించారు. స్టాండింగ్ కౌన్సిల్ చట్టపరంగా జీహెచ్ఎంసీకి అందిస్తున్న మద్దతు, సేవలు అత్యంత ముఖ్యమైనవని వారు అభిప్రాయపడ్డారు. వివాదాల పరిష్కారానికి చట్టపరమైన మార్గాల్లో ఆర్బిట్రేషన్ విధానం కూడా మంచి చర్యగా వారు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పౌరసేవల మెరుగుదల కోసం బార్ అసోసియేషన్ తరవున తమ పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు మేయర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.సి.బి.ఏ ప్రెసిడెంట్ కె.రవి కిషోర్, వైస్ ప్రెసిడెంట్స్ జి.చంద్రమోహన్, బి.రవీందర్, జనరల్ సెక్రటరీ ఎన్.వి.రమణ గౌడ్, జాయింట్ సెక్రటరీ హ్రీదైనాథ్ అసూర్య, లైబ్రేరియన్ కె.స్రవంతి, ట్రెజరర్ రవీందర్నాయక్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎం.సాయిచంద్, మహిళా ప్రతినిధి ఎం. పద్మావతి, ఈ.సి మెంబర్లు బి.శ్రీలత, లోకేష్ సొన్నేలా, ప్రొనీత్ సింగ్ పవార్, జె.మోహన్, బీం సింగ్, అక్షయ్ సింగ్, ఎం.ఆశ, ఆకుతోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్ పెరుగుదలపై ప్రహార్ పౌర సర్వే ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: 2017లో అన్ని రకాల ఆన్లైన్ గేమింగ్పై నిషేధాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందినా, గత కొన్నేళ్లుగా అక్రమ ఆన్లైన్ జూదం మరియు బెట్టింగ్ కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని సామాజిక సంస్థ ప్రహార్ రాష్ట్రవ్యాప్తంగా 2,500 మందిపై ఆధారంగా పౌర సర్వేను ప్రారంభించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షుడు అభయ్ రాజ్ మిశ్రా తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా ప్రజలు ఆన్లైన్ గేమింగ్ మరియు బెట్టింగ్ వేదికలను ఎలా అర్థం చేసుకుంటున్నారు? చట్టాలపై వారికి ఎంత అవగాహన ఉంది? ప్రభుత్వ చర్యలపై వారి ఆకాంక్షలు ఏవన్నీ? అన్న విషయాల్లో లోతైన సమాచారం సేకరించి, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ను సమర్పించనున్నట్లు వెల్లడించారు. అభయ్ రాజ్ మిశ్రా మాట్లాడుతూ, నియంత్రణ ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబించినప్పుడు అది బలవంతంగా కాకుండా స్వయంగా అమలవుతుంది. అందుకే ప్రజల గొంతును వినడానికి మేము ఈ సర్వే చేపడుతున్నాం అని తెలిపారు.ఇటీవలి అధ్యయనాల ప్రకారం, 2020 నుంచి 2025 మధ్య తెలంగాణలో ఆన్లైన్ బెట్టింగ్కు సంబంధిత సైబర్ నేరాలు 800% మేర పెరిగాయి. ఇప్పటికే 2025లో 3,900 పైగా కేసులు నమోదు కాగా, 25 మంది ప్రముఖులు నిషేధిత బెట్టింగ్ యాప్లను ప్రోత్సహించినందుకు ఆరోపణలు ఎదుర్కొన్నారు.ప్రహార్ జరిపిన మరో అధ్యయనంలో, యువతలో 75% మంది చట్టబద్ధమైన మరియు చట్టవిరుద్ధమైన గేమింగ్ ప్లాట్ఫామ్స్ మధ్య తేడా తెలియదని తేలింది. ఈ సర్వే ఫలితాలను ఒక నెలలో విడుదల చేయనున్నట్లు ప్రహార్ తెలిపింది. నియంత్రణ, అవగాహన, మరియు ప్రజల ఆకాంక్షల మధ్య సమతౌల్యం సాధించేందుకు ఇది ఒక డేటా ఆధారిత చర్చకు దారితీస్తుందని వారు పేర్కొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నవ జ్యోతి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం చింతల్ లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో సత్తచాటిన ఐడిపిఎల్ పట్వారీ ఎంక్లేవ్ కి చెందిన నవ జ్యోతి హై స్కూల్ విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన బాణావతు సింధు భాయ్ (584/600), అమీరెడ్డి కార్తీక్ రెడ్డి (584/600) లతో పాటు 120 మంది విద్యార్థులు, విద్యార్థినులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నవజ్యోతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యానికి ముందుగా శుభాకాంక్షలు. పదవ తరగతి విద్య అనేది విద్యార్థులకు అత్యంత కీలకమని, విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినట్లయితే బంగారు భవిష్యత్తును రూపొందించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎం. ఇందిరా రెడ్డి, డైరెక్టర్ ఆదిత్య కృాఎష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : తన దృాఎష్టికి వచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్నానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృాఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామన్నారు.

## ఘనంగా...బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ




కాప్రా, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం కుషాయిగూడ డిపో వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాతలు చుక్కాపురం నర్సింగ్ రావు, చినింగని ఆనంద్ రావు, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లూరి అంజన్న,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఎస్సీ ఎస్టీ స్టేట్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, స్టేట్ జనరల్ సెక్రటరీ దుబ్బాక యాదయ్య, డిపో ప్రెసిడెంట్ చక్రం మోహన్, సెక్రటరీ పండరి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కౌశల్య, బి. నర్సింగరావు, చుక్కాపురం దాసుజంగయ్య, ఆనంద్, సత్యనారాయణ, సుగుణాకర్, రామకృాఎష్ణ, లీలా రావు, తిరుపతి, రవి కిరణ్, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా జగద్గురు శ్రీ ఆది ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు





నల్లకుంట, మేజర్ న్యూస్: జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు నల్లకుంట లోని శంకరమఠంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద మంత్రాలతో మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం జరిపారు. అనంతరం సంప్రదాయబద్ధంగా మహ మంగళహారతి నిర్వహించారు.రాత్రి శ్రీ శంకర భగవత్పాదచార్యుల ఊరేగింపు శోభాయమానంగా జరిగింది.అంతకుముందు అద్వైతసిద్ధిరత్నాకర ఆచార్య శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి శ్రీ శంకర విజయం పై భక్త జనరంజకంగా ప్రవచించారు.ఈ సందర్భంగా శంకరమఠంలో కోలువైన శారదాంబకు పలు విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాస మూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి,ఎ.రామలింగేశ్వర రావు, పలువురు నగర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## శ్రీ ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్, ఆంధ్ర కేఫ్ చౌరస్తా సమీపంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం యొక్క 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ★బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వినయ్ కుమార్ ని స్వాగతించి,అర్చకులచే తీర్థ ప్రసాదాలు అందజేశారు. వార్షికోత్సవ వేడుకల్లో ★మాల బస్తి అధ్యక్షులు జి.ఎస్.మధుసూదన్,ఉపాధ్యక్షులు జె.మదన్మోహన్, జాయింట్ సెక్రటరీ జి.విజయ్ కుమార్, ఆర్గనైజర్ మరియు బీజేపీ నేతలు అరుణ్ కుమార్,ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు

# 'షారన్'కు మిస్ ఇంటర్నేషనల్ క్లాసిక్ కిరీటం



హైదరాబాద్, మెజర్ న్యూస్ : థాయ్లాండ్లోని పట్టాయాలో గల గార్డెన్ క్లిఫ్ రిసార్ట్, స్పాలో జరిగిన గ్రాండ్ ఇండి రాయల్ ఫైనల్లో మిస్ ఇంటర్నేషనల్ క్లాసిక్ 2025 కిరీటాన్ని హైదరాబాద్కు చెందిన షారన్ కార్మెల్ ఫెర్నాండెస్ దక్కించుకున్నారు.

ఇది ఇండి రాయల్ మిస్, మిసెస్ ఇంటర్నేషనల్ సీజన్ 10. 'ది పవర్ ఆఫ్ ది క్రౌన్' థీమ్తో ఈ ఈవెంట్ నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్ ప్రపంచంలో ఉన్న మహిళలను శక్తివంతం చేయడంలో ఒక దశాబ్దాన్ని జరుపుకుంది. న్యాయ పరిపాలన నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇరవై మందికి పైగా ఫైనలిస్టులు ఈ ప్రతిష్టాత్మక టైటిల్స్ కోసం పోటీపడ్డారు. అందం, వాక్చాతుర్యం, స్ఫూర్తిదాయకమైన ప్రయాణంతో షారన్ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా షారన్ కార్మెల్ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ ఈ కిరీటం చాలా ప్రత్యేకం అన్నారు. ఇది ఒక టైటిల్ కంటే ఎక్కువన్నారు. ఇది తమ కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి ఎదగడానికి సాహసించే ప్రతి మహిళకు నిదర్శనమన్నారు. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం, ఇతరులకు ప్రేరణగా ఉండటం చాలా గౌరవంగా ఉందన్నారు. ఆమె మాస్టర్ కార్పొరేట్ ట్రైనర్, హాస్పిటాలిటీ ఎక్స్పర్ట్, ఐఎస్బీ పూర్వ విద్యార్థి. ఆధునిక మహిళకు ఒక ఉదాహరణ. ఈ విజయం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, లక్షలాది మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు.

## పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దేశంలో మొట్టమొదటి టిక్రట్ విధానాన్ని నిర్వహిస్తుంది

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మియాపూర్లోని పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భారతదేశంలో మొట్టమొదటి టోటల్ ఎండోస్కోపిక్ కరోనరీ రివాస్కులరైజేషన్ వయా థొరాకోటమీ ను విజయవంతంగా నిర్వహించింది. ఇది మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ పల్స్ హార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎస్ ముఖర్జీ నేతృత్వంలోని అంకితభావంతో కూడిన బృందం, సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ వంశీ కృష్ణ, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ముప్వ శ్రీనివాస్, కార్డియాక్ అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ శశికాంత్ నేతృత్వంలో ఈ అధునాతన ప్రక్రియను నిర్వహించింది. రొమ్ము ఎముకను తెరవాల్సిన సాంప్రదాయ బైపాస్ సర్జరీలా కాకుండా, ఛాతీ యొక్క ఎడమ వైపున ఒక చిన్న కోత (ఎడమ పూర్వ థొరాకోటమీ) ద్వారా నిర్వహించబడు తుంది, స్టెర్నోటమీని నివారిస్తూ,బహుళ బ్లాక్ చేయబడిన ధమనుల యొక్క పూర్తి రివాస్కులరైజేషన్ను అనుమతిస్తుంది.ఇది నొప్పిని తగ్గిస్తుంది, ఆసుపత్రి బసను తగ్గిస్తుంది, వేగంగా కోలుకునేలా చేస్తుంది మరియు చిన్న మచ్చలను వదిలివేస్తుంది – శస్త్రచికిత్స ప్రభావాన్ని రాజీ పడకుండా. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ మాట్లాడుతూ,పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుండె సంరక్షణలో ఆవిష్కరణలలో ముందంజలో ఉండటానికి కట్టుబడి ఉంది. తెలంగాణలోని మా రోగులకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతలు, పద్ధతులను అందించడంపై మా దృష్టి ఎల్లప్పుడూ ఉంది. భారతదేశంలో మొట్టమొదటి థొరాకోటమీ విజయవంతంగా పూర్తి చేయడం మా క్లినికల్ నైపుణ్యం, మౌలిక సదుపాయాలు కనిష్ట ఇన్వాసివ్, రోగికి అనుకూలమైన కార్డియాక్ సొల్యూషన్స్ పట్ల అంకితభావానికి నిదర్శనం.దీనికి తోడు, శస్త్రచికిత్సకు నాయకత్వం వహించిన డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ




,భారతదేశంలో థొరాకోటమీ నిర్వహించడం ఇదే మొదటిసారి. ఇది కరోనరీ ఆర్టరీ బైపాస్ సర్జరీ యొక్క భవిష్యత్తును సూచిస్తుందికనిష్ట ఇన్వాసివ్ విధానం యొక్క ప్రయోజనాలతో పూర్తి రివాస్కులరైజేషన్ యొక్క ప్రయోజనాలను మినిమల్లీ ఇన్వాసివ్ విధానం యొక్క ప్రయోజనాలతో కలుపుతుంది. పల్స్ హార్ట్లోని మా రోగులకు ఈ అత్యాధునిక పరిష్కారాన్ని తీసుకురావడానికి మేము గర్విస్తున్నాము అన్నారు.మియాపూర్,కేపీ ఎచ్ బి లో ఉన్న పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఇంటర్వెన్షనల్ సర్జికల్ కార్డియాలజీ, అత్యవసర సంరక్షణ రోగి-కేంద్రకృత సేవలలో దాని అత్యుత్తమతకు ప్రసిద్ధి చెందింది. అత్యంత అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అధునాతన మౌలిక సదుపాయాలతో, ఆసుపత్రి తెలంగాణ మరియు వెలుపల గుండె సంరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉంది.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య వనస్థలిపురం విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన శ్రీ చైతన్య ఏ.జి.యం టి. సతీష్,




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్టేట్ టాప్ మార్క్ 594/600 సాధించిన శుభ సందర్భంగా వనస్థలిపురం బ్రాంచ్ టాప్ మార్క్స 586/600 సాధించిన విజయపరంపర లో భాగంగా వనస్థలి పురం బ్రంచ్ విద్యాసంస్థ గొప్పదనాన్ని విజయం ప్రతిధ్వనించే విధంగా శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.యం సతీష్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రీ చైతన్య దే ఘన విజయమని, మరో విద్యా సంస్థ ఆ స్థానాన్ని చేరుకోలేదని, శ్రీ చైతన్య దే ఘన విజయమని, మరో విద్యా సంస్థ చేరుకోలేదని శ్రీ చైతన్య సంస్థలు ఆ విధమైన సహాయ సహకారాలని విధ్యార్థులకు అందిస్తుందని తెలుపుతూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.యం టి. సతీష్, ఆర్.ఐలు వెంకట్రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీ ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రీతి, వనస్థలిపురం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏ.ఓ మల్లేష్, సి.బ్యాంచ్ ఇన్ఛార్జ్ రమేష్లు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ సమస్యలపై మాట్లాడిన స్టాండింగ్ కమిటీ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్

కాప్రా, మేజర్ న్యూస్: నగర మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణన్ అధ్యక్షతన శుక్రవారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ 9 అంశాలపై తీర్మానం చేశారు.స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ... చర్లపల్లి డివిజన్ లో స్ట్రీట్ లైట్స్, సైన్ బోర్డ్స్, చెరువుల సుందరీకరణ, డ్రైనేజీ, వీధి కుక్కల సమస్యలపై మాట్లాడారు. నిధులు శాంక్షన్ అయినా పనులు స్టార్ట్ కావడానికి చాలా సమయం తీసుకుంటు న్నారని, అలా కాకుండా పది పదిహేను రోజుల్లో పనులు స్టార్ట్ అయ్యేటట్టు చూడాలని మేయర్, కమిషనర్ లకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు.



## హైదర్గూడ పైపులైన్ల పనుల పరిశీలన



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : హైదర్గూడా లో పునర్నిర్మిస్తున్న పైపులైన్ పనులను శుక్రవారం హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పనులను త్వరగా పూర్తి చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ప్రవీణ్, ఏఈ పవన్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రాము, జలమండలి మేనేజర్ ఉమామహేశ్వర్, శానిటేషన్ సిబ్బంది సుబ్బయ్య ,కాంగ్రెస్ నాయకులు రామన్ గౌడ్, మహేష్ ,సందీప్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ పరిశీలన



ఎర్రగడ్డ..మేజర్న్యూస్.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ప్రారంభం అయిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎర్రగడ్డ డివిజన్ సీనియర్ నాయకులు మోసిన్ ఖురెషి , ఎర్ర కృష్ణ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు ఆనంద్నగర్లో గల రేషన్ షాపుకు వారు చేరుకొని కార్డు దారులతో సరుకుల పంపిణీ వివరాలపై వాకబు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సంస్కరణలు తీసుకవస్తుంది అని గుర్తు చేస్తు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరలన్నా అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్య పడుతుందని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొహ్మద్ సర్దార్, యాదగిరి యాదవ్, ఆకాష్ , భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కుల గణన ప్రకటనపై డాక్టర్ దిడ్డి సుధాకర్ హర్షం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జన గణనలో కుల గణనకు మోడీ ప్రభుత్వం పచ్చజెండా ఊపడం హర్షణీయమని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు మాదిరి కుల గణన చేసి బుట్ట దాఖలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతిపక్షాల నిరంతర ఒత్తిడి కారణంగా జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కుల గణనతో వెనుకబడిన వర్గాలను గుర్తించడం, సామాజిక అసమానతలను పరిష్కరించడానికి మరియు అణగారిన వర్గాలను ఆదుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందు, కుల గణన చేయాలన్న ప్రతిపక్ష పార్టీలను పట్టణ నక్సల్ ఆలోచనకు సంకేతంగా ప్రధాని మోదీ చూపాడన్నారు. కానీ నేడు కుల ఆధారిత జనాభా గణనకు ఆమోదం తెలపడం దేశ ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు.దీనిని మహిళా రిజర్వేషన్ బిల్లు లా బుట్టదాఖలు చేస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెవుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తన ప్రకటనలో అన్నారు.

# హిందీ ప్రచార సభ 90 ఏళ్ల వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆహ్వానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచారసభ( హైదరాబాద్ )స్థాపించబడి 90 ఏండ్లైన సందర్భంగా మే చివరి వారంలోజాతీయ స్థాయిలో నిర్వహించనున్న 90వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం హిందీ ప్రచార సభ , హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృఎందం గవర్నర్ ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్.గైబువల్లి మాట్లాడుతూ... హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో గతంలో భారత ప్రథమ రాష్ట్రపతి డా బాబు రాజేంద్ర ప్రసాద్, పూర్వ రాష్ట్రపతులు జ్ఞాని జైల్ సింగ్, శంకర్ దయాల్ శర్మ, ఉప రాష్ట్రపతులు బి.డి.జత్తి, పూర్వ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, లోక్ సభ స్పీకర్ హుకుమ్ సింగ్, హోం మంత్రి ఎస్.బి.చౌహాన్, సుష్మ స్వరాజ్ తో పాటు అనేక మంది గవర్నర్లు, కేంద్ర మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. హిందీ భాషేతర ప్రాంతాలలో హిందీ భాషాభివృఎద్ధినకు విశేష కృఎషిచేస్తూ 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందీ ప్రచార సభ ప్రతినిధులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో హిందీ ప్రచార సభ హైదరాబాద్ న్యాయ సలహాదారులు జె.వెంకటరామ్ నరసింహా రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీఎతికాంత్ భారతి, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు కె.రామచందర్, సెక్రటరీ ఏ.కె.రాజు, ఉద్యోగుల సంఘం సెక్రటరీ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మనగర్‌లో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కొంపల్లి, మేజర్న్యూస్: 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మనగర్లో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతో ముఖాభివృఎద్ధిగా అభివృఎద్ధి చేశామని, నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృఎద్ధి చేస్తామన్నారు. నేటి కాంక్రీట్ జంగల్లో ఆడుకోవడానికి సరైన వసతులు, సదుపాయాలు లేక పిల్లలు, పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి, గత ప్రభుత్వ హయాంలోని దాదావు రూ. 3 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేసి ఇటీవల ప్రారంభోత్సవం చేశామన్నారు. కానీ కొందరు నాయకులు ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నాయకులంటే అభివృఎద్ధి కారకులుగా ఉండాలి కానీ అభివృఎద్ధి నిరోధకులుగా ఉండవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కే. జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్



నాయకులు హనుమంత్, జమేదార్ సంతోష్, బాబు గౌడ్, అజయ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, వివేక్, మల్లేష్ గౌడ్, దాసు, ప్రభాకర్, బండ మహేందర్, నాని, గిరి, మైసమ్మనగర్ బి బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప గుప్తా, జనరల్ సెక్రెటరీ బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, బస్తీ వాసులు ఎల్ఐసి వెంకటేష్, శ్రీశైలం చారి, రమేష్ చారి, నాగార్జున్, ప్రేమ్ సాయి, సాయి కిరణ్, ఉపేందర్, కన్నయ్య, భాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఆఫీసర్ చంద్రావతికి వినతిపత్రం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కలెక్టర్, ఎమ్మార్వో చొరవ వల్ల వాటర్ వర్క్స కి కేటాయించిన ఎకరం స్థలంకన్నా 20 గుంటలు ఎక్కువ ఉన్న స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థలంలో ప్రభుత్వ పాఠశాల నందు నూతనంగా 16 క్లాస్ రూములు నిర్మాణానికి ఓ సాఫ్ట్వేర్ కంపెనీ ముందుకు వచ్చింది. కానీ వాటర్ వర్క్స అధికారులు మాత్రం 20 గుంటలు స్థలం తమదే అంటూ పేచీ పెడుతున్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన క్లాస్ రూమ్ల నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతిని ఆకుల సతీష్ కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆఫీసర్ చంద్రావతి వాటర్ వర్క్స అధికారులతో మాట్లాడి వెంటనే స్కూల్ నందు క్లాస్ రూమ్ల నిర్మాణానికి స్థలంలో హద్దులు చూపించాల్సిందిగా ఆర్డివోకి ఆదేశించారు. అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రజలకి తగినంత మంచినీరు అందించడం చేతగాని వాటర్ వర్క్స అధికారులు, పేద పిల్లల చదువులకు అడ్డు తగులుతున్నారన్నారు. నూతన క్లాస్ రూమ్ కార్పొరేట్ సంస్థ 16 క్లాస్ రూమ్ లో నిర్మాణానికి ముందు వస్తే అక్రమంగా ఆక్రమించుకున్న 20 గుంటల స్థలం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఒకవేళ క్లాస్ రూమ్ లో నిర్మాణానికి ముందుకు వచ్చిన సంస్థ వెనకకు వెళ్తే వాటర్ వర్క్స ఆఫీస్ ముట్టడిస్తామని, చదువుకునే ప్రభుత్వ పాఠశాల క్లాస్ రూముల నిర్మాణాన్ని ఇబ్బందులు కలిగిస్తే వాటర్ వర్క అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



నెషినల్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గడ్డ మీది అనురాధా గౌడ్ ని నియమించారు.బీసీ సంక్షేమ సం ఘం క జాతీయ అధ్యక్షుడు ఆర్. కృఎష్ణయ్య అందించారు.

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**



పంజాగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా 2009 బ్యాచ్ కి చెందిన పీవీ రామ్ ప్రసాద్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్స్పెక్టర్ గా కొనసాగుతున్న బోస్ కిరణ్ గాంధీ నగర్ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వెళ్ళారు. రామ్ ప్రసాద్ గతంలో ఎస్సార్ నగర్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ గా కూడా విధులు నిర్వహించారు.

**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

# అందుబాటు ధరల్లో నాణ్యమైన సేవలు


## ఆటమ్ సెలూన్ సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ బాబు



అమీర్ పేట,మేజర్ న్యూస్:వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సౌందర్య సేవలను అందిస్తామని ఆటమ్ సెలూన్ సహ వ్యవస్థాపకుడు,బిజినెస్ హెడ్ శ్రీధర్ బాబు అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ఆరో బ్రాంచ్ ప్రారంభోత్సవాన్ని వారు శుక్రవారం నిర్వహించారు.ప్రారంభోత్సవానికి ప్రముఖ అందాల నటి డింపుల్ హయాతి హాజరై నూతన సెలూన్ ను ప్రారంభించారు. కాసేపు సెలూన్ పరిసరాల్లో సందడి చేశారు. అనంతరం డింపుల్ మాట్లాడుతూ ఆరు తన అదృఎష్ట సంఖ్య అని,ఆటమ్ సెలూన్ ఆరో శాఖను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.అందంగా కనిపించడంతో పాటు మానసిక సౌందర్యాన్ని పెంపొందించుకోవాలని అభిప్రాయపడ్డారు.ఆటమ్ సేవలతో వినియోగదారులు ఎల్లవుడు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.సంస్థ సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ బాబు మాట్లాడుతూ తాము హెయిర్, బ్యూటీ, నెయిల్ సర్వీసులతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నాం అన్నారు.వారి ఆదరణతోనే విస్తరిస్తున్నామని తెలియజేశారు.అనుకూలమైన ధరల్లో నాణ్యమైన సెలూన్ సేవల కోసం ఆటమ్ సెలూన్ సందర్శించాలని పిలువునిచ్చారు. ఔత్సాహికులకు ఫ్రాంచైజ్ అవకాశం కల్పిస్తున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, తదితరులున్నారు.

# గోపాల్ యాదవ్ సన్మానిస్తున్న నాయకులు

## గోపాల్ యాదవ్ అంకితభవంతో పని చేశారు: రాముయాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: : ఉద్యోగులు పని చేసినన్ని రోజులు అంకితభవంతో పని చేస్తే వారికి జీవితంతం గర్తింవు ఉంటుందని మాజీ వూలపల్లి రాముయాదవ్ అన్నారు. కుషాయిగూడ అర్టీసి డిపోలో అడిషనల్ డిపో క్లర్క్ గా పని చేసిన బొల్లం గోపాల్ యాదవ్ పదవీవిరమణ పొందారు.కుషాయిగూడ డిపోలో ఏర్పాటు చేసిన విడ్కోల్ సమావేశంలో గోపాల్ యాదవ్ దంపతులను నాయకులు బోదాన్ లక్ష్మి నారాయణ మిట్టపల్లి విజయ్ గౌడ్లతో కలసి రాములయాదవ్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ యాదవ్ ఉద్యోగాన్ని దైవ కార్యంగా భవించి ఉద్యోగం చేశారని గోపాల్ యాదవ్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు. ఈసందర్భంగా గోపాల్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మ్యానేజర్ మహేష్కుమార్, నాయకులు లక్ష్మినారయణ, విజయ్డ్, బేతాల బాల్రాజు,బాల్ రెడ్డి శంకర్, డిపో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జలమండలిలో 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ విఫలం : ఎమ్మెల్యే

## -ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులు



కొంపల్లి, మేజర్‌న్యూస్ : డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, డి. పోచంపల్లి, బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ను కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులైన నీరు, భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. వేసవికాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మంచినీటి సరఫరా సరిగా లేదని దీంతో మంచినీరు లేక గొంతు ఎండుతుందన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో ఉండడంతో నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉంటున్న వారు మెల్ల మెల్లగా కొందరు కొందరుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి మారుతున్నారని, మరోపక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పించలేక ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఇళ్లలోని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తూ వేధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవారు ఆత్మగౌరవంగా బ్రతకాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ సముదాయాల వద్ద మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, డిమాండ్ కు తగ్గ మంచినీటి సరఫరా లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అనంతరం మౌలిక వసతుల కల్పనపై అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతో సామాజిక న్యాయ రాజ్య నిర్మాణం జరగాలి

## సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ సింహాద్రి



కాప్రా, మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో కులగణన ను జనగణనతో చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. శుక్రవారం తార్నాక లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... కులగణన డిమాండును అంగీకరిస్తూ భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించడం గొప్ప పరిణామమన్నారు. ఇది భారత జాతి ఆకాంక్ష లలో భాగంగా సమాజ్వాది పార్టీ పి డి ఎ (బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీల) వ్యూహం, విజయంగా నమ్ముతుందన్నారు. సమాజ్ వాది



పార్టీ దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న సామాజిక న్యాయ రాజ్య నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తోడ్పడుతుందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు అధికారం అందించాల్సిన బాధ్యత భారత రాజ్యాంగ వ్యవస్థ పై ఉందన్నారు.ఈ రోజు దేశంలోని అన్ని వర్గాలు భారత సమాజాన్ని పీడిస్తున్న కులాల వెనుక బాటుతనంపై చర్చ కావడం గొప్ప పరిణామమని తెలిపారు. ఈ చర్చ బలంగా ముందు కు పోతూ ఆచరణలో ప్రజల ఆకాంక్షలను గౌరవించే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో డాక్టర్ నిమ్మ తోట వెంకటేశ్వర్లు, అక్కల బాబు గౌడ్, శ్రీహరిముదిరాజ్, కోకటి లక్ష్మణ్, బరిగల రామచందదు, జానంపేట రాములు ముదిరాజ్, మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ నయీమ్, రవికుమార్ బగేల్, హరికేష్ యాదవ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


# రవీంద్రభారతిలో ముసాఫిర్ పుస్తకావిష్కరణ సభ

రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: శుక్రవారం ఉదయం రవీంద్రభారతిలో ముసాఫిర్ పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈకార్యక్రమం విమల సాహితీ సమితి అధ్యక్షులు డా. జెల్ది విద్యాధర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈ పుస్తకావిష్కరణ సభ కార్యక్రమానికి ప్రముఖ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు, కళారత్న డా.బిక్కి కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మూర్తి దేవి అవార్డు గ్రహీత, ఆచార్య కొలకలూరి ఇనాక్, తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా ప్రసిద్ధ కవయిత్రి, అనువాదకురాలు, విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ చైర్మన్ డా. పి. విజయలక్ష్మిపండిట్, ప్రముఖ కవి, సాహితీవేత్త, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం, విశిష్ట అతిథులు, సమీక్షకులు ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, విమల సాహితీ ప్రధాన సంపాదకులు శైలజామిత్ర, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి రోహిణి పంజారి, గౌరవ అతిథులుగా ప్రముఖ కవయిత్రి, విమల సాహితీ గౌరవ సంపాదకులు కుసుమ ధర్మన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు, డా. రాధా కుసుమ, ప్రముఖ కవయిత్రి, విమర్శకులు, విమల




సాహితీ సంపాదకులు మంజుల సూర్య, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, రేడియో వ్యాఖ్యాత విమల సాహితీ సంపాదకులు కళ్యాణి తురుమెళ్ల ఈ సభను నిర్వహించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా కొండపాక రవీంద్రాచారి, కోగంటి ఉషారాణి, కళ్యాణి తురుమెళ్ల, ఝాన్సీ ముదుంబై తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ కవులు, రచయితలకు ఘనంగా సన్మానం చేశారు.

# ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తోందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి ,బాలానగర్ మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో బాలనగర్ మండలానికి సంబంధించి 145 మంది లబ్ధిదారులకు కూకట్ పల్లి మండలానికి సంబంధించి 80 మంది లబ్ధిదారులకు మొత్తం 225 మందికి చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ఆడబిడ్డ పెళ్లయితే వారి ఇబ్బందులు తెలుసుకొని వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో మొదట యాభై ఒక్కవేలను ఇచ్చేవారని తర్వాత 71 వేలుగా చేసి మళ్లీ ఆయన అంతటాయిని ఒక లక్షా నూట పదహారు రూపాయలు దేశంలో ఎక్కడా లేనివిధంగా అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం ఇస్తామన్నారని ఇప్పటికీ అది నోచుకోలేదని మండిపడ్డారు.. లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడువుతోందని అన్నారు.. ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎమ్మార్వో శ్రీనివాస్, కూకట్ పల్లి ఎమ్మార్వో స్వామి , కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్ ,పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్.. నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

# చందానగర్ సర్కిల్ ఎర్లీ బర్డ్ స్కీమ్ కింద రూ. 58.97 కోట్ల ఆస్తిపన్ను వసూలు : ఉపకమిషనర్ పి. మోహన్ రెడ్డి

మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ -21 : ఎర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్ను వసూళ్లలో చందానగర్ సర్కిల్ గతేడాది గణాంకాలను అధిగమించి మైలురాయిని సాధించిందని ఉపకమిషనర్ పి. మోహన్ రెడ్డి తెలిపారు. ఎర్లీ బర్డ్ పథకం కింద గత ఏడాది (2024-2025) రూ. 53.44 కోట్ల వసూళ్లు రాగా, ఈ ఏడాది (2025-2026) రూ.58.97 కోట్లు వసూలు చేసిందని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో, ఏప్రిల్ 30న ముగిసిన ఎర్లీ బర్డ్ పథకం కింద 56,624 మంది వ్యక్తులు ఆస్తిపన్ను చెల్లించారని, పన్ను చెల్లింపుదారులు జిహెచ్ఎంసీ ఆన్లైన్ పోర్టల్, సిటిజన్ సర్వీస్ సెంటర్లు, మీసేవా కేంద్రాలు మరియు బిల్ కలెక్టర్ తో సహా చెల్లింపులు చేయడానికి బహుళ ప్లాట్ఫారమ్లను ఉపయోగించారని తెలిపారు.ఈ సమావేశంలో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ల కృషిని అభినందించారు సహకరించిన పన్ను చెల్లింపుదారులకు ధన్యవాదాలు తెలిపారు.



# నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి

## డీసీ మోహన్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ 21లో టీఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చే 2 నెలల లోపు 3782 నూతన మహిళా సంఘటాలను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అందులో భాగంగా వార్డుల వారిగా ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క మహిళ తమ వంతు బాధ్యతగా సంఘాలలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న వారు తమ దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి నుంచి కొత్త పెన్షన్ల మంజూరుకు దరఖాస్తులు తీసుకోవడానికి ఆదేశించినందున అర్హులను దరఖాస్తులు సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సర్కిల్ డీసీ మాట్లాడుతూ కొత్త సంఘాల ఏర్పాటు జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు. కాలనీ సంఘాల అధ్యక్షులతో వార్డు కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులను చందానగర్ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలని కూడా డీసీ మోహన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎల్ఎఫ్ ఓబీ మెంబర్లు, ఆర్పీలు, యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక అంశాలపై పట్టుసాధిస్తే ఫలితాలు రాబట్టొచ్చు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ఎంచుకున్న రంగంలోని మౌలిక అంశాలపై లోతైన అవగాహన ఏర్పరచుకుంటే, దానిపై సూక్ష్మ స్థాయిలో పరిశోధన చేపట్టి, మంచి ఫలితాలు రాబట్టవచ్చని ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో శుక్రవారం సూక్ష్మ నాళాలలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహంలో నిర్దేశిత ఔషధ లక్ష్యం పీడన పల్సేషన్ ప్రభావం అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అమ్మ కడుపులోని శిశువు ముందుగా శ్వాస తీసుకుంటుందని, ఆ తరువాత ఊపిరితిత్తులు, శ్వాస, అలా ఒక్కో అవయవం ప్రాణం పోసుకుని తమ విధిని తుది శ్వాస వరకు నిర్వస్తుంటాయని చెప్పారు. శ్వాస ఆగిపోయాక కూడా కొంతసేపు గుండె పనిచేసినా, తుది శ్వాస తరువాత ఆ ప్రాణిలో జీవం ఉండదన్నారు. ఓ అంశంపై ఇంత సూక్ష్మమైన వివేచన,అవగాహన ఏర్పరచుకోగలిగితే, ఆ తరువాత వివిధ అంశాలపై మనం చేపట్టే పరిశోధన మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు.ప్రొఫెసర్ మూర్తి తన ఆకర్షణీయమైన ప్రెజెంటేషన్ లో, రక్తనాళాల లో ద్రావణ వ్యాప్తి యొక్క సంక్లిష్టత, ముఖ్యంగా అయస్కాంత ఔషధ లక్ష్యం, దాని అనువర్తనాలపై దృాఎష్టి పెట్టారు. ఎల్లిస్ మోడల్ తో సహా వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలపై ఆయన విశదీకరించారు. ద్రావణ వ్యాప్తి, మోడలింగ్ లో హై-ఆర్డర్ ప్రాముఖ్యతను వివరించారు. ద్రవాలని పీల్చుకోవడం, హెచ్చు తగ్గుల పీడనం, శరీర త్వరణం వంటి అంశాలు ద్రావణ వ్యాప్తి నమూనాలను గణనీయంగా ఎలా ప్రభావితం చేస్తాయో, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలకు ఆచరణాత్మక చిక్కులతో సహా ప్రొఫెసర్ మూర్తి తన పరిశోధనాంశాలను వివరించారు. ముఖ్యంగా, షీర్ ఒత్తిడి పరామితి అనంతం వైపు మొగ్గు చూపుతున్నందున, ఎల్లిస్ ద్రవ ప్రవర్తన న్యూటోనియన్ ద్రవాలతో కలుస్తుందని పరిశోధనాత్మకంగా నిరూపించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రెజా అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేసి, సత్కరించారు. పలువురు అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ మూర్తి వివరణాత్మక జవాబులిచ్చి, వారిని సమాధాన పరిచారు.

# భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నాం

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సగర భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర స్థాయిలో అధికారికంగా నిర్వహించడాన్ని స్వాగతిస్తూ బీసీ సంఘాల ప్రతినిధులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 4 న రవీంద్ర భారతి లో నిర్వహించనున్న భగీరథ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ బాలరాజ్ గౌడ్ లు మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతి వేడుకలు సందర్భంగా ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం హర్షించతగ్గ విషయం అన్నారు. భగీరథ మహర్షి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని వారు డిమాండ్ చేసారు. అలాగే వచ్చే సంవత్సరం నుంచి ప్రభుత్వమే అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలనీ కూడా వారు డిమాండ్ చేశారు.ఈ వేడుకలను ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అధికారికంగా జరపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తున్నాం అని పేర్కొన్నారు.అలాగే, మే 4న రవీంద్రభారతిలో జరిగే భగీరథ జయంతి ఉత్సవాలలో మహిళలు , యువకులు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఈ ఉత్సవాలను అధికారికంగా జరిపేందుకు అనుమతినివ్వడం పట్ల కూడా వారు తమ హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అన్ని బీసీ కులాలను సమ్మిళితంగా ఉత్సవాల్లో భాగస్వామ్యం చేస్తామని, రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్తో కేంద్రాన్ని వేడుకుంటాం, అని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని, అధికారిక ఆమోదం తెలపడాన్ని నాయకులు స్వాగతించారు. మే 4న జరగబోయే రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని సూచించారు. సమావేశం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెదల ఆంజనేయులు సాగర్ , కెపి.రాములు సాగర్, గౌరక్క సత్యం సాగర్, మారుతి సాగర్, మహిళా నాయకురాళ్లు పల్లవి సగర, సరిత, జయమ్మ సగర తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులు అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : రాజకీయ నాయకులు అంటే అభివృాఎద్ధికి కారకులుగా ఉండాలి కానీ అభివృద్ధి నిరోధకులుగా ఉండొద్దని మైసమ్మ నగర్ సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ నందు 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతో ముఖాభివృాఎద్ధిగా అభివృాఎద్ధి పరచామన్నారు. నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి పరుస్తామని తెలిపారు. నేటి కాంక్రీట్ జంగల్ లో ఆడుకోవడానికి సరైన వసతులు, సదుపాయాలు లేక పిల్లలు, పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి గత ప్రభుత్వ హయాంలోని దాదావు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేసి ఇటీవల ప్రారంభోత్సవం నిర్వహించామన్నారు. కానీ కొందరు నాయకులు ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నాయకులంటే అభివృాఎద్ధి కారకులుగా ఉండాలి కానీ అభివృాఎద్ధి నిరోధకులుగా ఉండొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రఅశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు హనుమంత్, జమేదార్ సంతోష్, బాబు గౌడ్, అజయ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, వివేక్, మల్లేష్ గౌడ్, దాసు, ప్రభాకర్, బండ మహేందర్, నాని, గిరి, మైసమ్మ నగర్ బి బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప గుప్తా, జనరల్ సెక్రెటరీ బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, బస్తీ వాసులు ఎల్ఐసి వెంకటేష్, శ్రీశైలం చారి, రమేష్ చారి, నాగార్జున్, ప్రేమ్ సాయి, సాయి కిరణ్, ఉపేందర్, కన్నయ్య, భాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2 పుస్తకాలు ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సౌమ్యుడు పట్టుదల ఉన్న మనిషి శ్రీధర్ దేశ్ పాండే అని పేర్కొన్నారు.నూరు ప్పాళ్ళ నిజాలను శ్రీధర్ రాసారని అంబారు.కాళ్లేశ్వరం పై వక్రీ కరణాలను అసలు నిజాలను వుస్తకంలో రాసారని అన్నారు.100 ఏళ్ళ ముందు చూవుతో నీటి ప్రాజెక్టులు ని కే సీ ఆర్ నిర్మించారని దూర దృాఎష్టి ఉందని అన్నారు.శ్రీధర్ నీటివనరుల పై 2 వు స్తకాలను తెలుగు యూనివర్సిటీ లో విడుదల చేశారు

# చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుంది

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,చెరువులు బాగుంటేనే ఊరు బాగుంటుందని.. భూగర్భ జలాలు వుష్కలంగా ఉంటే మానవాళి మనుగడ సుభిక్షంగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు అన్నారు... శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు క్యాంపు కార్యాలయంలో హైడ్రా అధికారులతో సమావేశమై అనంతరం నల్లచెరువు వద్ద అధికారులతో చెరువును పర్యవేక్షించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, పట్టాదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా టీడీఆర్ విషయంలో గానీ సరిహద్దుల విషయంలో కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.. నిరుపేదలకు ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని తెలిపారు.. చెరువులు సుందరీకరణకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు..

# ఉత్తమ ఫలితాలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

## బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





కొంపల్లి, మేజర్న్యూస్: విద్యలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన త్రివేణి పాఠశాల విద్యార్థులుష బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ను మర్యాదపూర్వకంగా కలిశారు. టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583), విద్యా చైత్ర(577), అమృాఎత(576), శ్రీశాంత్ (575), వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు. ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆశీస్సులు, యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ సుబ్బారావు, సిఆర్ఓ వెంకట్రావు, ప్రిన్సిపాల్ శివకీర్తన, వైస్ ప్రిన్సిపాల్ నళిని, క్యాంపస్ ఇంఛార్జ్ క్రాంతి, చిన్నారావు, వనిత, మీనా తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## : బీసి మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ లో చేపట్టబోయే జనాభా లెక్కింపులో కుల గణనను కూడా చేర్చాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న సంచలన నిర్ణయంపై శుక్రవారం బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కులగణన చేపట్టాలనే నిర్ణయానికి బీసీ మహాసభ తరుపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర కేబినెట్ మంత్రులకు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న బీసీల కల సాకారం కాబోతుందని వీరేష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రముఖ బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సబ్బండ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి, వారిలో చైతన్యం తేవాలనే దృఢ సంకల్పంతో బీసీ కులాలన్నింటినీ ఏకం చేసి ఉద్యమాన్ని నడిపిన ఘనత వారికి చెందుతుందన్నారు. వారి కృషి ఫలితమే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతకి ముందడుగు వేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా కులగణన చేపట్టి వనరుల్లో, సంపదలో, రాజకీయ అవకాశాల్లో, ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీ వర్గాలకు న్యాయమైన వాటా పంచాలని కేంద్రాన్ని కోరారు. రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావాలంటే ఏ కులం వారు ఎందరు ఉన్నారన్న లెక్కలు ప్రభుత్వాలు ముందుగా తేల్చాలని సూచించారు. కులాల లెక్కలు ఏ రాష్ట్రంలోనూ సమగ్రంగా లేవని, కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలు మాత్రమే జనాభా లెక్కలతో కలిపి లెక్కించడంతో బీసీలు రాజకీయంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరంగా వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కుల గణన కార్యక్రమాన్ని చేపట్టి అన్ని కులాల వారికి సమన్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క కులగణన చేయడమే కాదు, చట్ట సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కులను ఎస్సీ, ఎస్టీ బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో సమానంగా దక్కేలా చూడాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడిచినా, ఇప్పటివరకు ఆరుసార్లు జనాభా గణన చేపట్టిన పాలకులు కులాల లెక్కలు సమగ్రంగా తీయలేక పోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం బీసీల న్యాయమైన డిమాండును గౌరవించి జనాభా లెక్కలు, కులాల లెక్కలు తీయాలని నిర్ణయం తీసుకోవడం దేశంలోనే ఓ చారిత్రత్మక ఘట్టమని స్పష్టం చేశారు. బీసీ జనగణనపై దేశంలోని పలు రాష్ట్రాలు తీర్మానం చేసి కేంద్రానికి పంపాయని ఈ సందర్భంగా వీరేష్ గుర్తుచేశారు.

# విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర కృషి ఫలితమే ఈ ఫలితాలు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల నిరంతర కృషి ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నవజ్యోతి హై స్కూల్ 120 విద్యార్థులకు 500 పైన మార్కులు సాధించడంతో పాటు 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. అనంతరం కరస్పండెంట్ ఇందిరా మాలిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదిగా నగదు పురస్కారం అందజేసి, విద్యార్థులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు రాంరెడ్డి, సంతోష్, మోహన్ రావు, వీణ, సుధారాణి శ్రీ లక్ష్మి, రవి కుమార్, నారాయణ రావు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి చారిత్రాత్మక నియామకం

★హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ప్రకటన ★అధ్యక్షురాలుగా నియమించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిమాయత్నగర్ డివిజన్ అధ్యక్షురాలిగా జి. మాధవిని నియమిస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో బీజేపీ మరింత బలోపేతం అయ్యేందుకు జి. మాధవి కృషి చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి. మాధవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి ఏమిటో చూపిస్తానని తెలిపారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయం జరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలుపుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు.

# వీలైనంత త్వరగా కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**నిరంతరం ప్రజల మధ్య ఉంటా - సమస్యల పరిష్కారం కోసం పని చేస్తా**

**బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటి ఏర్పరుచుకున్న సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ని కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కాలనీలో వర్షపు నీరు కాలనీ నుండి సులువుగా పోయేందుకు కాలువలో పూడికలు తీయాలని, ఓపెన్ జిమ్, పార్క్ అభివృద్ధి చేయాలని కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ న రేష్‌కుమార్, ట్రెజరర్ రఘుపతిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వీ, కార్యవర్గ సభ్యులు జ్యోతికుమారి, వనజాక్షి, దయాకర్‌రెడ్డి, ధర్మరాజు, మధుకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, రాములు, సుధాకర్‌చారి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఏంట్రన్స్ పరీక్షలను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఃఈనెల 4వ తేదిన నిర్వహించే నీట్ ఏంట్రెన్స పరీక్షలను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీట్ ఏంట్రెన్స్ నిర్వహణ,భూ భారతి,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పురోగతిపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నీట్ ఏంట్రెన్స్ పరీక్షల నిర్వహణపై సి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో నీట్ ఏంట్రెన్స్ పరీక్ష నిర్వహణకు 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని,మొత్తం 72,507 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన చెప్పారు. అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని,ఏవిధమైన అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా,పరీక్షను ప్రశాంతంగా నిర్వహించడానికి పరీక్ష కేంద్రాలవద్ద విస్తృతంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరీక్ష కేంద్రాలవద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు తీసుకోడానికి ,సరిపడా బయో మెట్రిక్ మిషన్లను సమకూర్చుకోవాలన్నారు. ఈ నీట్ పరీక్షలకు సంబంధించి హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 62 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని,26,609 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిష్టినా చోంగ్తు వెల్లడించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక సీనియర్ అధికారిని,నోడల్ అధికారిగా, ఒక పోలీస్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తున్నట్లు, ప్రతి పరీక్ష కేంద్రాల్లో సి.సి.టి.వి.లను,మౌళిక సదుపాయాలైన తాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలవద్ద జిల్లా కలెక్టర్ల సమన్వయంతో విస్తృతంగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని అడిషనల్ డిజి. మహేష్ భగవత్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవో పి. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



ఫిల్మ్ నగర్ లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ గా 2007 బ్యాచ్ కి చెందిన సంతోషం సౌధ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ గోషామహల్ పోలీస్ స్టేషన్ కి బదిలి పై వెళ్లడం తో సంతోషం శుక్రవారం శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సంతోషం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా కూడా పనిచేసారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ఎవరైనా సహాయం కోసం తనను నేరుగా సంప్రదించవచ్చుని తెలిపారు. శాంతి భద్రత ల పరిరక్షణ కోసం ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన తెలిపారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో సువర్ణ కిరీట ధారణ మహోత్సవం

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ

హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము లో శ్రీ శ్రీ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కిరీట ధారణ మహోత్సవం కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సువర్ణ కిరీట ధారణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారి కృప ప్రజలందరి పై ఉంటుందని అన్నారు.

